## గత కరెంటు కష్టాలు మరచిపోలేదు



ఉమ్మడి పాలకుల ఏలుబడిలో కరెంట్ కష్టా లను ఏ రైతూ మరచిపోలేదు. ఆనాడు వ్యవ సాయానికి, గృహాలకు, పరిశ్రమలకు కరెంట్ ఇచ్చిన విధానం.. నేడు సీఎం కేసీఆర్ పాల నలో అందిస్తున్న విధానాన్ని రచ్చబండ వద్ద రైతులు బేరీజు వేసుకుంటున్నారు. రైతులు 10హెచ్‌పీ సామర్థ్యం గల మోటర్లతో 3 గంటల విద్యుత్ ఇస్తానన్న మతిలేని రేవంత్ రెడ్డి మాటలను యావత్ తెలంగాణ పల్లె రైతాంగం గమనిస్తోంది. యావత్ రైతాంగం మూడోసారీ సీఎం కేసీఆర్‌ను గెలిపించుకొని 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను మూడోసారి ఇప్పించు కుంటాం. **– బొగ్గారపు రాంబాబు, రైతు, కోదుమూరు, చింతకాని మండలం**

## పుష్కలంగా నీటి తడులు



నేను మూడు ఎకరాల సీడ్ మక్క పంట సాగు చేస్తున్నా. గతంలో సాగు చేసిన పంటలకు నీటితడులు అందించేందుకు రాత్రుళ్లు సైతం మోటర్ వద్ద నిద్ర చేసేవాడిని. కరెంటు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియక ఇబ్బంది పడేవాడిని. ఒకవైపు ఎండిపోతున్న పంటను చూసి కన్నీళ్లొచ్చేవి. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సర్కార్‌లో నిరంతర ఉచిత విద్యుత్ అందిస్తున్నది. ఉద్యోగుల మాదిరిగానే ఉదయం 9 గంటలకు పొలంలోకి వెళ్లి సాయంత్రం వరకు నీటితడులు పెట్టుకొని ఇంటికి వస్తున్నా. **– బండిబోయిన రామకృష్ణ, రైతు, కొత్తూరు, దమ్మపేట మండలం**

## కరెంటు పోవడం తెలియదు



గత కాంగ్రెస్ పాలనలో సరిగా కరెంటు ఉండేదికాదు. పొలాల వద్ద తోటి రైతులతో కలిసి మోటర్ల వద్ద కరెంటు కోసం పడిగాపులు పడే వాళ్లం. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక 24 గంటల నాణ్యమైన కరెంటు సరఫరా చేస్తున్నారు. కాంగ్రెస్ పాలకులు 3 గంటల విద్యుత్ చాలు.. 10హెచ్‌పీ మోటర్లతో వ్యవసాయం చేసుకోవచ్చని చెప్పడం హాస్యా స్పదంగా ఉంది. 10హెచ్‌పీ మోటర్లతో వ్యవసాయం చేస్తే ఇచ్చిన కరెంటు సరిపోకపోవడంతోపాటు మోటర్లు కాలిపోయి ట్రాన్స్‌ఫార్మర్లు పేలే అవకాశం ఉంది. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే రైతులు రాజుగా మారి వ్యవసాయం చేస్తున్నారు. **– గాదె నర్సిరెడ్డి, రైతు, మోరంపల్లిబంజరు**

## అప్పుడు వైండింగ్ పని ఎక్కువ



గత కాంగ్రెస్ హయాంలో లో వోల్టేజీ, అరకొర విద్యుత్‌తో మోటర్లు, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోయి మాకు వైండింగ్ పని ఎక్కువగా దొరికేది. ఎప్పుడూ హడావుడిగా ఉండేవాళ్లం. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక రైతుల బాధలు తప్పాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఆ పరిస్థితి మారింది. మాకు పూర్తిగా పనిభారం తగ్గింది. మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు నిరంతరం పనిచేస్తు న్నాయి. రైతులు కూడా సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నారు. **– ఎనుగుల అఖిల్, మోటరు మెకానిక్, బూర్గంపహాడ్**

## మాకు పనిభారం తగ్గింది



నేను 40 ఏళ్లుగా మోటరు మెకానిక్‌గా పనిచేస్తున్నా. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో లోవోల్టేజీ, అరకొర విద్యుత్ వల్ల మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు నిత్యం కాలిపోయి మాకు వైండింగ్ పని ఎక్కువగా దొరికేది. ఎప్పుడు ఏ రైతు ఫోన్ చేస్తాడో తెలియని పరిస్థితి. కానీ.. తెలంగాణ వచ్చాక సీఎం కేసీ ఆర్ హయాంలో పరిస్థితి మారింది. మాకు పనిభారం తగ్గింది. మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు నిరంతరాయంగా పనిచేస్తున్నాయి. నాణ్యమైన విద్యుత్ 24 గంటలు సరఫరా అవుతుండడంతో మోటర్లు కాలిపోయే అవకాశం లేదు. మాకు పనిభారం తప్పి నప్పటికీ రైతులు సంతోషంగా ఉండడం మాకు సంతోషంగా ఉంది. **– మహ్మద్ అబ్దుల్లా, మోటర్ మెకానిక్, సత్తుపల్లి**

## మోటర్ల వద్ద నిద్రబాధ తప్పింది



తెలంగాణ ప్రభుత్వంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతుండ డంతో ఈ ఏడాది పంట పుష్కలంగా పండింది. మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయే పరిస్థితి లేదు. నాణ్యమైన విద్యుత్ ఉచితంగా అందుతుండ డంతో సంతోషంగా ఉన్నాం. కాంగ్రెస్ వస్తే 10హెచ్‌పీ మోటర్లు కొనుగోలు చేయాలి. మూడు గంటలే కరెంటు ఇస్తామనే వార్తలు వినిపిస్తున్నాయి. 10హెచ్‌పీ మోటరు కొనుగోలు చేయాలంటే ఆర్థికంగా ఇబ్బందే. మాకు ఆ ఇబ్బందులు లేకుండా ఉండాలంటే మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వమే రావాలి. **– పాలకొల్లు ధర్మయ్య, రైతు, కాకర్లపల్లి**

## 24 గంటల కరెంటే ముద్దు



రేవంత్‌రెడ్డి అన్నట్లు మూడు గంటల విద్యుత్‌తో ఒక్క మడి అయినా తడు స్తుందా. ఈ విషయం ఆయనకు తెలుసా.. నాకున్న ఆరెకరాల భూమిలో వ్యవసాయం చేస్తున్నా. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల విద్యుత్‌తో నాణ్యమైన పంటలు పండించుకుంటున్నాం. కాంగ్రెసోళ్ల మాటలతో మళ్లీ తిరిగి పాతరోజులు వస్తాయోటేనే భయం వేస్తోంది. గతంలో ఎప్పుడు కరెంటు వస్తుందో.. పోతుందో తెలియని పరిస్థితి. కానీ.. నేడు ఆ పరిస్థితులు లేవు. రైతుకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తే 5హెచ్‌పీ మోటర్లతో పంటలు పండించుకుంటాం. సీఎం కేసీఆర్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటాం. **– గుంపెన భద్రయ్య, రైతు, మల్లెలమడుగు, అశ్వాపురం మండలం**

## నాడు పడిగాపులు కాసేవాళ్లం..



నా పేరు అంగోత్ లఘుపతి. మాది టేకుల పల్లి మండలం బేతంపూడి గ్రామ పంచా యతీ వెంకట్యాతండా. నేను 25 ఏళ్లుగా ఎల క్ట్రీషియన్‌గా పని చేస్తున్నా. 2014కు ముందు కాలిపోయిన రైతుల మోటర్లను చూడాలంటే కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియక పడిగా పులు కాసేవారం. రాత్రుళ్లు కూడా మోటర్ల వద్దకు వెళ్లి బాగు చేసిన సందర్భాలెన్నో. కానీ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత విద్యుత్ సమస్యలు తగిపోయి నిరంతరం కరెంట్ ఉండడంతో మోటర్లకు లో వోల్టేజ్ సమస్య లేదు. ఇప్పుడు రైతులకు కరెంట్ సమస్య తగ్గి పంటలు బాగున్నాయి. కరెంటు సమస్య తీర్చిన సీఎం కేసీఆర్‌కు రైతుల పక్షాన ధన్యవాదాలు. **– అంగోత్ లఘుపతి, ఎలక్ట్రీషియన్, వెంకట్యాతండా, టేకులపల్లి**

## 10 హెచ్‌పీతో మోటర్లు కాలడం ఖాయం



కాంగ్రెస్ నాయకులు అన్నట్లు 10హెచ్‌పీ మోటర్లు బిగిస్తే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపో వడం ఖాయం. అంతేకాక భూగర్భ జలం నిండుకోవడంతోపాటు మోటర్లపై లోడ్ పడి ట్రాన్స్‌ఫార్మర్లపై పడి కాలిపోతాయి. ఇవన్నీ తెలిసిన రైతులెవరూ ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న విద్యుత్ విధానా నికే మొగ్గుచూపుతారు. కానీ.. కాంగ్రెస్ నాయకుల మాటలకు, చేతలకు పొంతన లేకుండా సత్యదూరంగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో రైతు ముఖ్యమంత్రిగా ఉండడం వలనే రైతులకు అత్యంత ప్రాధాన్యం పెరిగింది. సీఎం కేసీఆర్ మూడోసారీ ముఖ్య మంత్రిగా ఉండాలని రైతులంతా కోరుకుంటున్నాం. **– వంకాయలపాటి సత్యనారాయణ, రైతు, నాగులవంచ, చింతకాని మండలం**

- మూడు గంటల కరెంటు వద్దు.. వారి పాలనా వద్దు



# పడిగాపులు..

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎవుసం ఆగమాగం

**కరెంట్ కోసం పడిగాపులు.. పొలం వద్దే జాగారాలు.. పాముకాట్లు.. కరెంట్ షాక్‌లు.. రైతుల ప్రాణాలతో చెలగాటాలు.. కాలిన మోటర్లు.. పేలిన ట్రాన్స్‌ఫార్మర్లు.. ఇవీ కాంగ్రెస్ పాలనలో సాగిన 'సాగు'బాటు. నాటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పంటలకు ఏడు గంటల ఉచిత విద్యుత్‌ను ఎంతో ఆర్భాటంగా ప్రకటించారు. అన్న మాటే గానీ ఆచరణలో అది ఎప్పుడూ జరగలేదు. కరెంట్ ఎప్పుడు వస్తదా .. అని రైతులు ఎదురుచూసేవారు. మూడు గంటల కరెంట్ ఇస్తే ఒక మడి కష్టంగా పారేది.. మడి చివరికి నీరు చేరేలోపే కరెంట్ హుష్ కాకి..! రాత్రికి ఎప్పుడో మళ్లా కరెంట్ వస్తే తడిసిన మడే మళ్లా తడిసేది. రాత్రిళ్లు రైతులు బ్యాటరీలు వేసుకుని పొలానికి వెళ్లేవారు. అక్కడే కునుకు తీస్తూ కరెంట్ రాగానే ఉలిక్కిపడి లేచేవారు. అలా పొలాలకు వెళ్లి పాముకాటుకు గురై, కరెంట్ షాక్ కొట్టి చనిపోయిన వారెందరో ఉన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రైతుల గోస తీరింది. పంటలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందుతున్నది. ఎవుసం ఇలా పచ్చగా సాగుతుంటే కాంగ్రెసోళ్ల కళ్లలో జిల్లేళ్లు మొలిచినయి అనుకుంటా..! పంటలకు ముద్దుగ మూడు గంటల కరెంట్ ఇస్తరంట.. లక్షల సొమ్ము పెట్టి 10 హెచ్‌పీ మోటర్లు, సరంజామా బిగించుకోవాల్నట. కాంగ్రెసోళ్ల అతీ గతీ లేని మాటలపై నిప్పులపై నిప్పులు చెరుగుతున్నరు రైతులు. ఆ పార్టీ అధికారంలోకి వస్తే కరెంట్ ఖతమైతదని, మళ్లా పాత రోజులు వస్తయని బాజాప్తుగా చెప్తున్నరు.** *– ఖమ్మం, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

## మా పంటలకు ధోకా లేదు



తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక 24 గంటల కరెంటుతో మా పంటలకు ధోకా లేదు. నేను ఆరెకరాలు సాగు చేస్తున్నా. నాణ్యమైన విద్యుత్ సరఫరా కావడంతో పంటలు బాగా పండుతున్నాయి. కాంగ్రెస్ పాలకుల హయాంలో ఏడు గంటలు, మూడు గంటలు కరెంటు ఇస్తే పంట తడవక.. సుమారు రూ.5లక్షల నుంచి రూ.6లక్షల వరకు నష్టపోయాను. మోటర్లు కాలి పోయి ఎన్నో ఇబ్బందులు పడ్డా. ఇప్పుడు కూడా కాంగ్రెస్ నేతలు మూడు గంటలు కరెంటు చాలు.. 10హెచ్‌పీ మోటర్లతో ఎకరం తడుస్తుందని చెప్పడం సరికాదు. 10హెచ్‌పీ మోటర్లు కొనుగోలు చేయాలంటే రైతుకు తలకుమించిన భారం. కరెంటు లేకపోతే ట్రాన్స్‌ఫార్మర్లు సైతం పేలే అవకాశాలు ఎక్కువ. 24 గంటల కరెంటుతోనే మేలు జరుగుతుంది. **– అయ్యప్పరెడ్డి శ్రీధర్, రైతు, బుర్రవేముల, దుమ్ముగూడెం మండలం**

## పంటలకు ఇబ్బంది లేదు



తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇవ్వడం వల్లనే పంటలు బాగా పండుతున్నాయి. ఏ మేరకు నీరు అవసరమో ఆ మేరకు పంటలు సాగు చేసి మంచి దిగుబ డులు సాధిస్తున్నాం. కరెంటు లేకపోతే వ్యవసాయం బంద్ చేసుకోవడమే ఉత్తమం. కరెంటు జోలికొస్తే ఊరుకునేది లేదు. మాకు మంచి పరిపాలన సాగుతుంది. మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ కావడం ఖాయం. **– వేల్పుల చిన్నవీరయ్య, రైతు, తిప్పనపల్లి, చంద్రుగొండ మండలం**

## ఉచిత విద్యుత్‌తో రెండు పంటలు



ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కోసం చాలా ఇబ్బందులు పడ్డాం. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మిషన్ కాకతీ యతో చెరువుల్లో నీటి నిల్వతోపాటు భూగర్భ జలాలు పెరి గాయి. బోర్లలో నీరు సుమారు 120 నుంచి 160 అడు గుల్లో ఉంది. ఖరీఫ్, రబీలో పంటలు సాగు చేసుకుం టున్నాం. కరెంటు సమస్య లేదు. సీఎం కేసీఆర్ దయవల్ల 3 ఎకరాల పోడు భూమికి పట్టా వచ్చింది. కరెంటు 24 గంటలు ఉండడం వల్ల మా గ్రామంలోని గిరిజనులు చాలా మంది మోటర్లు బిగించుకుని తడులు పెడు తున్నారు. 3 గంటల కరెంటు వల్ల ఎకరం తడి పెట్టాలంటే కనీసం 4 రోజులు పడుతుంది. కాంగ్రెస్ వస్తే మళ్లీ చీకటి రోజులే. **– మడివి ముత్యాలు, రైతు, అనంతారం**

## కాంగ్రెస్ వస్తే మళ్లీ పాతరోజులే



తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ పాతరోజులే వస్తాయి. 10హెచ్‌పీ మోటరు ద్వారా గంటలో ఎకరం నీరు పారించవచ్చని రేవంత్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. కేసీఆర్ వచ్చాక 24 గంటలు విద్యుత్ నిరంతరాయంగా అందుతుండడంతో రైతులు ఎప్పుడు పొలాలకు వెళ్లినా మోటరు వేసుకుని సాగు పనులు చేసుకునే అవకాశం ఉంది. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుల పరిస్థితి ఎలా ఉంటుందో నని రైతుగా భయం పట్టుకుంది. మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం వస్తే రైతు లకు మేలు జరుగుతుంది. **– చిన్నశెట్టి సత్యనారాయణ, రైతు, దమ్మపేట**

## ఇప్పుడు సుఖం చూస్తున్నాం



తెలంగాణ రాక ముందు పొలానికి నీళ్లు పెట్టేందుకు విద్యుత్ మోటర్ల వద్ద నేను, మా నాన్న ఇబ్బంది పడ్డాం. కరెంట్ ఎప్పుడో రావడంతో మోటర్లు లోడ్ ఎత్తుకోవడం వల్ల ఫీజులు పోవడంతో మళ్లీ ఉరుకులు పరుగులు పెట్టేవాళ్లం. ఎకరానికి నీళ్లు పెట్టాలంటే దాదాపు మూడు రోజులు రేయింబవళ్లు కష్టపడితేనే నీళ్లు పట్టేవి. కానీ.. సీఎం కేసీఆర్ 24 గంటలు కరెంట్ ఇవ్వడం వల్ల పొలాలకు పూర్తిగా నీరు పారు తోంది. ఆనాడు కష్టాన్ని చూశాం.. ఈనాడు సౌలభ్యాన్ని చూస్తున్నాం. ఒక రైతుకు ఇంతకన్నా కావాల్సింది ఇంకేముంది. **– వెలివెల కృష్ణయ్య, రైతు, పెనుబల్లి**

## నాడు పంటలు వదిలేసుకున్న



గతంలో అరకొర విద్యుత్‌తో మోటర్లకు ఒక్కసారిగా స్విచ్ వేయడంతో కొన్ని మోటర్లు కాలిపోవడం, కొన్ని ఇబ్బంది పెట్టడం ఇదే సరిపోయేది. విసుగెత్తి మోటర్ల వల్ల వ్యవసాయం చేయడంతో మాతో కాదని దేవు డిపై భారం వేసేవాళ్లం. కానీ.. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత కారు చీకట్లను పారదోలుతూ నిరంతర విద్యుత్ ఇస్తున్నారు. తెలం గాణ వచ్చిన తర్వాత ఏ ఒక్క ఎకరం కూడా ఇంతవరకు ఎండిపోయిన దాఖ లాలు లేవు. తెలంగాణ వస్తే ఇంత ఉపయోగం ఉంటుందనేది రైతులకు కళ్లారా కనిపిస్తున్నది. **– కాపు హరిబాబు, రైతు, మొండికుంట**